క్లుప్తంగా

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోధ పాండు రంగారెడ్డి



రావిర్యాలలో లబ్ధిదారురాలికి మంజూరు పత్రాన్ని అందజేస్తున్న నాయకులు

తుక్కుగూడ: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతోనే సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుందని మహేశ్వరం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోధ పాండు రంగారెడ్డి అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని రావిర్యాల మూడో వార్డులో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత పదేళ్ల బీఆర్ఎస్ కాలంలో ఏ ఒక్కరికి సొంత గూడును కల్పించ లేదని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో మున్సిపాలిటీ వ్యాప్తంగా ఇళ్ల నిర్మాణాలు ప్రారంభమయ్యాయని, దీంతో నిరుపేదలు సంతోషంగా ఉన్నారన్నారు. అదేవిధంగా గ్రామంలో లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో నాయకులు మునగని రాజు, కోటగళ్ల రాజుకుమార్, కోటగళ్ల రంజిత్‌కుమార్, బాల్‌రాజ్, రామాస్వామి, అర్జున్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

సున్నం చెరువు అభివృద్ధి పనుల ప్రారంభం



సున్నం చెరువులో మెట్లను ప్రారంభిస్తున్న అమెజాన్ సంస్థ ప్రతినిధులు, అధికారులు

కందుకూరు: మండల పరిధిలోని కొత్తగూడలోని సున్నం చెరువుకు అమెజాన్ సంస్థ సీఎస్ఆర్ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టింది. కట్ట వెడల్పు, రాయితో బలోపేతంతో పాటు అలుగు, బతుకమ్మల నిమజ్జనం కోసం మెట్లు నిర్మించారు. కట్టపైన సోలార్ లైట్లు ఏర్పాటు చేశారు. సంస్థ ప్రతినిధులు ఆదిత్యచౌదరి(ఇండియా డేటా హెడ్), తాతాజీ, శంకర్ ప్రసాద్(హైదరాబాద్ డేటా హెడ్), సురేష్, ఇరిగేషన్ డీఈ జగదీశ్వర్, ఏఈ హబీబ్, ఎంపీడీఓ సరిత తదితరులు గురువారం వీటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆ సంస్థ ప్రతినిధులను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు సాధ మల్లారెడ్డి, బొక్క మాధవరెడ్డి, రావిచెట్టు యాదయ్య, పంచాయతీ కార్యదర్శి ఉమాదేవి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి

మంచాల: వ్యవసాయ పొలంలో విద్యుత్ షాక్‌తో ఓ పాడి గేదె మృతి చెందింది. ఈ సంఘటన మంచాల మండలం లోయపల్లి గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. కావలి పోషమ్మ- అంజయ్య దంపతులకు పాడి పశువులే జీవనాధారం. ఎప్పటిలాగే గురువారం ఉదయం మెండికట్ట చెరువు సమీపంలోని వ్యవసాయ పొలానికి పశువులను మేతకు తీసుకెళ్లారు. మేత మేస్తున్న క్రమంలో పొలంలోని వ్యవసాయ బోరు విద్యుత్ వైర్లు పశువుకు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. చనిపోయిన గేదె విలువ సుమారు రూ.లక్ష 50 వేలు ఉంటుందని, బాధిత రైతును ప్రభుత్వం ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు మహేందర్‌జీ కోరారు.

వర్షాలకు కూలిన ఇల్లు



కూలిన ఇల్లు

ఇబ్రహీంపట్నం: రెండు రోజులుగా కురిసిన వర్షానికి ఇబ్రహీంపట్నం అంబేడ్కర్‌నగర్‌లోని ధార లావణ్యకు చెందిన ఇల్లు కూలిపోయింది. వర్షాలకు ఇంటి స్లాబ్ భాగం నుంచి నిమ్ము వచ్చి పైకప్పు గురువారం ఉదయం కూలింది. ఆ సమయంలో ఇంటి అవరణలో ఎవరూ లేక పోవడంతో ప్రమాదం తప్పింది. దినసరి కూలీగా పనిచేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాని, పేదరికంతో బాధపడుతున్నామని, తమకు ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేసి ప్రభుత్వం ఆదుకోవాలని బాధితురాలు కోరారు. ఈ మేరకు తహసీల్దార్‌కు దరఖాస్తు చేసుకున్నామని తెలిపారు.



మిథులానగర్ చర్చి వద్ద వరదనీరు వెళ్లేందుకు తాత్కాలికంగా తీసిన నాలా



బుధవారం రాత్రి కురిసిన వర్షానికి మిథులానగర్‌లోని ఓ వీధిలో చేరిన బురద

వరదనీటి సమస్య తీరేనా?

- వర్షాకాలం సమీపిస్తున్నా ప్రారంభం కాని పైపులైన్ పనులు
- నిధులు మంజూరైనా ముందుకు సాగని వైనం
- ఆందోళనలో మిథులానగర్, సత్యసాయినగర్‌వాసులు
- పట్టించుకోని అధికారులు

మీర్‌పేట: వర్షాకాలం సమీపిస్తుందంటే లోతట్టు ప్రాంతాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. మున్సిపల్ పరిధిలోని పలు కాలనీల్లో సరైన పైపులైన్ వ్యవస్థ లేకపోవడంతో చిన్నపాటి వర్షం పడినా స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. ఇక భారీ వర్షం పడినప్పుడు వారు భయటకు కూడా వెళ్లలేని పరిస్థితి. ఈ కాలనీల్లో పైపులైన్ విషయంపై పలుమార్లు ఉన్నతాధికారులకు విన్నవించడంతో నిధులు మంజూరయ్యాయి. వర్షాకాలం మొదలయ్యే సరికి పనులు పూర్తి చేయాలని స్థానిక ఎమ్మెల్యే ఆదేశాలు కూడా జారీ చేశారు. కానీ కార్పొరేషన్ అధికారుల నిర్లక్ష్యంతో పనులు ముందుకు సాగడం లేదు. ఈ వర్షాకాలం సైతం తమకు ఇబ్బందులు తప్పవంటీ ఆయా కాలనీవాసులు ఆందోళనకు గురవుతున్నారు. మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధి మిథులానగర్, సత్యసాయినగర్ లోతట్టు ప్రాంతాలు కావడంతో కొద్దిపాటి వర్షం పడినా వీధుల్లో, ఇళ్లలోకి వర్షపు నీరు వచ్చి చేరుతుంది. ఇక భారీ వర్షం పడిందంటే ప్రజలు ఇళ్లలో నుంచి బయటకు రాలేని పరిస్థితులు ఏర్పడతాయి. వర్షాకాలం ప్రారంభం కాకముందే గత ఏప్రిల్ నెలలో, తాజాగా బుధవారం రాత్రి కురిసిన వర్షాలకు ఈ రెండు కాలనీలను వరదనీరు ముంచెత్తింది. గురువారం కూడా వర్షంపడే సూచన ఉండడంతో కాలనీ వాసులు ఆందోళనకు గురవుతున్నారు.

పనులు మొదలయ్యేదెప్పుడో?

మంత్రాల చెరువు కింద ఉన్న లోతట్టు కాలనీలు ముంపునకు గురికాకుండా వరదనీరు వెళ్లేందుకు గాను ప్రత్యేకంగా పైపులైన్ నిర్మాణానికి గతంలోనే ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. నూతన మున్సిపల్ కార్యాలయ భవనం నుంచి మిథులానగర్ మీదుగా సత్యసాయినగర్ కల్వర్టు వరకు పైపులైన్ నిర్మించాల్సి ఉంది. ఇందుకోసం రూ.90లక్షల నిధులనూ విడుదల చేశారు. రెండేళ్ల క్రితం వరదనీరు వెళ్లేందుకు తాత్కాలికంగా తీసిన నాలా నేటికీ అలాగే ఉందని, వర్షాకాలం సమీపిస్తున్నప్పటికీ పనులు ప్రారంభం కాలేదని ముంపు ప్రాంత కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. పైపులైన్ నిర్మాణం కోసం స్థానిక ఎమ్మెల్యే నిధులు విడుదల చేసి, వర్షాకాలానికి ముందే పనులు పూర్తి చేయాలని కార్పొరేషన్ అధికారులకు పలుమార్లు ఆదేశించినా పనుల్లో ఒక్క అడుగు ముందుకు పడలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీలైనంత త్వరగా అధికారులు పైపులైన్ పనులను ప్రారంభించి పూర్తిచేయాలని కోరుతున్నారు.

భాగ్యరెడ్డివర్మ సేవలు మరువలేనివి



భాగ్యరెడ్డివర్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కమిషనర్ సరస్వతి, సిబ్బంది

బడంగ్‌పేట్: భాగ్యరెడ్డివర్మ 134వ జయంతిని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కమిషనర్ సరస్వతి మాట్లాడుతూ.. భాగ్యరెడ్డివర్మ సంఘ సంస్కర్తగా, ఆంధ్రమహాసభ స్థాపకుడిగా సేవలు అందించాడని గుర్తుచేశారు. హైదరాబాద్ సంస్థానంలో 26కు పైగా దళిత బాలికల పాఠశాలలను స్థాపించి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశారని కొనియాడారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ వి.శ్యామ్‌సుందర్, మేనేజర్ నాగేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, సీనియర్ అసిస్టెంట్ మమతారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణపై అవగాహన

అమృత్ మిత్ర కార్యక్రమంలో భాగంగా గురువారం బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఉమెన్ ఫర్ ట్రీస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యులుగా కమిషనర్ పి.సరస్వతి పాల్గొని మహిళలకు, సిబ్బందికి, మహిళా సంఘాల ప్రతినిధులకు మొక్కల సంరక్షణపై అవగాహన కల్పించారు. మొక్కలు నాటి సంరక్షించేలా ప్రజలకు కాలనీవాసులకు అవగాహన కల్పించాలని కోరారు. పర్యావరణ పరిరక్షణకు పాటుపడుదామని పిలుపునిచ్చారు.

బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం



గంగారంలో లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మునావత్ పాండునాయక్

మహేశ్వరం: బీఆర్ఎస్ హయాంలో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షుడు మునావత్ పాండునాయక్ పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని గంగారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మంజూరైన 37 ఇళ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి ఆయన మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, అభివృద్ధే కాంగ్రెస్ ధ్యేయమన్నారు. గత బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో ఒక్క నిరుపేదకు కూడా డబుల్ ఇళ్లు ఇవ్వలేదని విమర్శించారు. పేదలను పూర్తిగా విస్మరించిందన్నారు. అర్హత కలిగి ఇళ్ల నిర్మాణం చేసుకునేందుకు ముందుకొచ్చిన వారికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామన్నారు. ఇంటి నిర్మాణం 400 ఫీట్లు తగ్గకుండా ఆర్‌సీసీ స్లాబుతో నిర్మాణం చేయాలని కోరారు. ఉత్తర్వులు వచ్చిన 30 రోజుల్లో ఇంటి నిర్మాణం పనులు మొదలుపెట్టాలని ఆయన సూచించారు. అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు కేతావత్ సూర్యనాయక్, కల్వకోల్ అంజయ్య, ఎం.దేవేందర్‌నాయక్, పంచాయతీ కార్యదర్శి జి.నవీన్‌కుమార్ పలువురు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు



ఇళ్లకు మార్కింగ్ వేసే కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ యాదగిరి

పహాడీషరీఫ్: కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పేదల సొంతింటి కల సాకారమవుతుందని జల్‌పల్లి మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బుడుమాల యాదగిరి అన్నారు. జల్‌పల్లి గ్రామంలోని 16వ వార్డులో ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారుల ఇళ్ల మార్కింగ్ వేసే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మహేశ్వరం కాంగ్రెస్ ఇన్‌చార్జి నేతృత్వంలో గ్రామంలో అసలైన నిరుపేదలుగా ఉన్న ఎనిమిది మంది లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు కావడం హర్షణీయమన్నారు. గత ప్రభుత్వ హయంలో డబుల్ బెడ్రూం ఇళ్ల పేరుతో పేదలకు ఆశ చూపించి మోసం చేశారన్నారు. కాని ప్రజాపాలనలో అర్హులైన వారందరికీ న్యాయం జరుగుతుందన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు విషయంలో అధికారులు పారదర్శకంగా వ్యవహరించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు యంజాల కాంత, షమంతమ్మ, సయ్యద్ నవాజ్ పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే రాక

యాచారం: యాచారం మండలంలో శుక్రవారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి పర్యటించనున్నారని ఇన్‌చార్జి ఎంపీడీఓ శైలజ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా మధ్యాహ్నం రెండు గంటలకు యాచారం రైతు వేదికలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేయనున్నారని ఆమె పేర్కొన్నారు.

గర్భిణులకు మెడికల్ కిట్ల అందజేత

ఆమనగల్లు: తలకొండపల్లి మండలం వీరన్నపల్లి గ్రామంలో గురువారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు గర్భిణులకు మెడికల్ కిట్లు పంపిణీ చేశారు. ట్రస్టు చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్ ఆధ్వర్యంలో కిట్లను సమకూర్చారు. కార్యక్రమంలో ఆశ కార్యకర్త శోభ, నాయకులు రాఘవేందర్, దేవేందర్, యాదయ్య, భరత్ తదితరులు ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

కడ్తాల్: ప్రజారోగ్య పరిరక్షణే ప్రభుత్వ లక్ష్యమని పీసీసీ సభ్యుడు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మండల పరిధి మైసిగండి గ్రామానికి చెందిన విశాల్‌నాయక్‌కు ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన రూ.44 వేల చెక్కును గురువారం బాధిత కుటుంబ సభ్యులకు ఆయన అందజేశారు. పేదల ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం సీఎం సహాయ నిధి పథకాన్ని అమలు చేస్తోందని, అర్హులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు హీరాసింగ్, తుసీరాం, రాజు, విజయ, శారద, గోపాల్, చందు, సాయి, రమేశ్, బాషా, సురేశ్, బీక్యా, రమేశ్ తదితరులు ఉన్నారు.

నిరుపేదల సంక్షేమమే ధ్యేయం

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మల్లారెడ్డి



అల్మాస్‌గూడలో లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేస్తున్న నాయకులు

బడంగ్‌పేట్: నిరుపేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయమని సీనియర్ నాయకుడు నవారు మల్లారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్‌లోని 32 వార్డుల్లో ఇళ్లు నిర్మించుకునేందుకు స్థలం ఉన్న వారిని ఎంపిక చేశామన్నారు. మొదటి విడత కింద సుమారు 200లకు పైగా లబ్ధిదారులను ప్రభుత్వం ఎంపిక చేసిందని వెల్లడించారు. లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి వార్డు అధికారులు మంజూరుపత్రాలు అందజేస్తున్నారన్నారు. వారంలోగా ముగ్గులు పోసి పనులు ప్రారంభించాలని లబ్ధిదారులను కోరారు. కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ సభ్యుడు బోయపల్లి గోవర్ధన్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ రాళ్లగూడం సంతోష్‌శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మిశెట్టి మనోహర్, కందికంటి నవీన్‌గౌడ్, 23వ వార్డు అధికారి శరత్‌చంద్ర తదితరులు ఉన్నారు.

ప్రభుత్వాన్ని ప్రశ్నించడం నేరమా?



కార్పొరేటర్ శ్రీవాణిని హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు

కార్పొరేటర్ శ్రీవాణి

హుడాకాంప్లెక్స్: సరూర్‌నగర్ విక్టోరియా హోమ్‌ను గురువారం 107 మంది ప్రపంచ సుందరీమణులు సందర్శించారు. వీరి పర్యటన నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. దీంట్లో భాగంగా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు ముందస్తుగా సరూర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిని హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ కార్యక్రమానికి ఆహ్వానించకపోవడంతో పాటు ముందస్తు అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యానికే పెద్ద అవమానమన్నారు. ప్రజల గొంతును అణిచివేయాలనే ప్రభుత్వ ధోరణి మారాలన్నారు. విదేశీ మహిళలకు పాదాభిషేకం చేయించి, బంగారు బహుమతులు ఇస్తూ తెలంగాణ ఆడపడుచులను అరెస్ట్ చేయడం సిగ్గుచేటన్నారు.

ముగిసిన క్రికెట్ టోర్నీ

కడ్తాల్: మండల పరిధి మైసిగండి గ్రామంలో వారం రోజులుగా నిర్వహించిన మండల స్థాయి క్రికెట్ పోటీలు గురువారంతో ముగిశాయి. ఈ మేరకు నిర్వహించిన బహుమతి ప్రదానంలో పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు.. విజేత జట్టు జవహర్‌లాల్‌కు రూ.15 వేలతో పాటు షీల్డ్ అందించగా, రన్నరప్‌గా నిలిచిన జట్టుకు బీజేపీ జిల్లా నాయకుడు రాందాస్‌నాయక్ రూ.11 వేలు, జ్ఞాపికను బహూకరించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు రెడ్యానాయక్, హీరాసింగ్, తులసీరాం, శివనాయక్, మల్లేశ్‌రాథోడ్, శ్రీను, కల్యాణ్, భాస్కర్, సుమన్, సాయికుమార్ ఉన్నారు.

ఘనంగా హనుమాన్ జయంతి

హనుమాన్ జయంతి వేడుకలను గురువారం మహేశ్వరం నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ ఆలయాల్లో ఉదయం నుంచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపించారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొనడంతో ఆలయాలు కిటకిటలాడాయి. సాయంత్రం విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్, హిందూవాహిని ఆధ్వర్యంలో శోభాయాత్రలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో యువకులు కాశాయ జెండాలతో ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు.



పహాడీషరీఫ్: ర్యాలీ ప్రారంభోత్సవంలో బీజేపీ నేత అందెల శ్రీరాములుయాదవ్, యువకులు



మహేశ్వరం: భక్తులకు దర్శనమిస్తున్న స్వామివారు



మీర్‌పేట: పూజల్లో పాల్గొన్న భక్తులు



తిమ్మాపూర్‌లో ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ చేస్తున్న ఎంపీటీసీ మాజీ సభ్యుడు తదితరులు



గుమ్మడవెల్లిలో లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందిస్తున్న ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు.

గ్రామాల్లో 'ఇందిరమ్మ' సందడి

- ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల అందజేత
- పనులను ప్రారంభించిన నాయకులు

కందుకూరు: బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని ఎంపీటీసీ మాజీ సభ్యులు వట్నాల ఈశ్వర్‌గౌడ్ తెలిపారు. గురువారం మండల పరిధిలోని తిమ్మాపూర్‌లో 54 మందికి మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు లబ్ధిదారులతో కలిసి భూమి పూజ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. మహేశ్వరం నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ ప్రత్యేక చొరవతో పెద్ద ఎత్తున ఇళ్లు మంజూరయ్యాయని కొనియాడారు. కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, నాయకులు పి.ప్రశాంత్‌రెడ్డి, ఎస్.నర్సింహా, జి.పారేష్, జి.అంజయ్య, యు.శ్రీను, ఎ.ఉదయ్‌కిరణ్, వి.శ్యామల, జి.జంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

పులిమామిడిలో..

పులిమామిడిలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరైన పత్రాలను ఇందిరమ్మ కమిటీ సభ్యులు అందజేశారు. కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, నాయకులు బానూరి నరేందర్‌రెడ్డి, బుక్క పాండురంగారెడ్డి, రమేష్, బి.గంగాధర్‌రెడ్డి, పి.రవీందర్, బి.మహేందర్‌రెడ్డి, పి.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

గుమ్మడవెల్లిలో..

గుమ్మడవెల్లిలో పంచాయతీ కార్యదర్శి పి.శ్రీశైలం ఆధ్వర్యంలో 41 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందించి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, యు.బాబురావు, ఎస్.గణేష్‌నాయక్, ఏ.మహేందర్‌కురుమ, నాయకులు టి.నవీన్, జి.కుమార్, దినేష్, టి.వెంకటేష్, యాదగిరి, కె.కుమార్, పాండుగౌడ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

నేదునూరు, మాన్యగూడలో..

నేదునూరులో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజలు చేసిన కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎండీ అఫ్జల్‌బేగ్, జి.ప్రభాకర్‌రెడ్డి, లబ్ధిదారులు మంజుల, ఎ.మమత, శివాని, సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.